# ప్రజాజ్యోతి

**నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి**

గురువారం | 4 | ఏప్రిల్ | 2024 పేజీలు: 7




7

## పవిత్ర సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**-నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి**

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని మంత్రికి వినతి



కోదాడ టౌన్ ఏప్రిల్ 3 ( ప్రజా జ్యోతి): జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి అని టియూడబ్ల్యూజె (ఐజెయు) యూనియన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గింజుల అప్పిరెడ్డి, యూనియన్ అధ్యక్షులు కోలా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల చిరకాల స్వప్నం ఇళ్ల స్థలాలు సాధించుకోవడం అన్నారు. ఎన్నో ఏళ్లుగా అనేకమంది ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. అనంతరం మంత్రి స్పందిస్తూ అర్హులైన జర్నలిస్టులందరకు మా ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్షుడు బాధే రాము, సీనియర్ జర్నలిస్ట్ జే నరేందర్ , అలుగూరి హరినాథ్, ఆవుల మల్లికార్జున్, లంకేల దశరద రెడ్డి, మేకపోతుల వెంకటేశ్వర్లు, జూలూరు వీరభద్రం, కోట రాంబాబు, పగడాల వాసు, చలిగంటి దామోదర్, దాచేపల్లి సతీష్, లావుడియా రమేష్, చారు గుండ్ల అజయ్, షేక్ శంషుద్దీన్, పల్లపు శ్రీనివాస్, గంధం రాము చలిగంటి నాగరాజు, వెలిశాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు



## సైబర్ నేరాల కట్టడి కోసం ప్రత్యేక

# సైబర్ వారియర్స్ టీం

**సైబర్ నేరాల పై పిర్యాదులు అందిన వెంటనే సైబర్ వారియర్స్ తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలి**

**సైబర్ వారియర్స్ కు నూతన మొబైల్ ఫోన్స్, సిమ్ కార్డ్ అందజేసిన జిల్లా ఎస్పీ**

**బాధితులు 1930 కు గానీ, ఎన్‌సి ఆర్పీ పోర్టల్‌లో తక్షణమే నమోదు చేయాలి**

**జిల్లా ఎస్పీ చందనా దీప్తి**

నల్లగొండ ఏప్రిల్ 03, ( ప్రజా జ్యోతి): సైబర్ నేరాలను కట్టడి చేసేందుకు ప్రత్యేకంగా సైబర్ వారియర్స్ పేరిట బృందాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. సైబర్ నేరాలకు గురైన బాధితుల నుండి పిర్యాదు అందిన వెంటనే పోలీస్ స్టేషన్ ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్ తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆమె పోలీస్ సైబర్ వారియర్స్ అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన సమావేశంలో పోలీస్ స్టేషన్ ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్ కి మొబైల్ ఫోన్స్, సిమ్ కార్డ్స్ అందజేయడం జరిగింది. అనంతరం ..మిగతా 2లో

## ఈవీఎంల మొదటి రాండమేషన్ ప్రక్రియ పూర్తి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**

2



## సూర్యాపేట జిల్లాలో ముమ్మర తనిఖీలు

**సిజింగ్ వాటికి రసీదు అందించాలి.**

**జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు.**

2





# సైబర్ నేరాలపై అవగాహన

**ఎస్సై పెరిక రవీందర్**

పెన్ పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ ఆదేశాల మేరకు,పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్ పరిదిలోని అన్నారం గ్రామం లో పోలీసు కళాభృందం అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.మహిళల,విద్యార్థుల రక్షణ,చట్టాలు, విద్యా విధానాలు, సమస్యలను అధిగమించడం, సోషల్ మీడియా, ఇంటర్నెట్ సద్వినియోగం లాంటి అంశాలపై మరియు విద్యార్థులు ఒత్తిడి అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలి, లక్ష్యం కోసం కృషి చేయాలని పోలీస్ కళాబృందం సభ్యులు పాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పెన్ పహాడ్ మండల సబ్ ఇన్స్పెక్టర్ పి. రవీందర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ అధ్వర్యంలో మహిళల రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని,గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకుండా పరిష్కారం చేసుకోవాలి చట్టాలను చేతుల్లోకి తీసుకోకుండా వాటిని గౌరవించి పోలీస్ వారికి తెలియపరచాలి. ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సోషల్ మీడియాలో ఎవరినైనా ఉద్దేశించి అభ్యంతరకరమైన పోస్టులు పెట్టరాదు.సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, %యూవీ% కార్డ్ వివరాలు, %ట్యూ% వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దు అని తెలియజేశారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.పోలీసు కళబృందం వారు సాంస్కృతిక, జానపద



కార్యక్రమాలతో సామాజిక అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం నందు పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మురళీధర్ రెడ్డి, పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి,నాగార్జున, క్రిష్ణ,చారి,గరులింగం మరియు గ్రామ ప్రజానీకం పాల్గొన్నారు.

# సైబర్ నేరాల కట్టడి కోసం ప్రత్యేక సైబర్ వారియర్స్ టీం



మొదటి పేజీ తరువాయి...

ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో జరుగుతున్న సైబర్ నేరాలు, ప్రజలు మోసపోతున్నా తీరు పై ప్రశ్నించారు.నమోదు అయిన కేసులలో ఫ్రీజ్ అయిన అమౌంట్, పోగొట్టుకున్న అమౌంట్ బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకున్న చర్యల పై వివరాలు అడిగి తెసుకున్నారు. ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులు,మెసేజ్ లు క్లిక్ చేయకూడదన్నారు. సైబర్ నేరగాళ్లు నకిలీ వెబ్ సైట్ల ద్వారా అమాయకులను నమ్మించి వారి వద్ద నుంచి డబ్బులు లాగేస్తున్నారని ,అంతే కాకుండా వైద్య సహాయం,పేరు పొందిన కంపెనీలలో ఉద్యోగాల పేరుతో సులభంగా నమ్మే మోసాలను ఎంచుకొని మోసాలు చేస్తున్నారు అని అన్నారు. లోన్ యాప్ అంటూ సులభంగా లోన్ లు ఇస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తూ ప్రజల యొక్క డేటా మొత్తం తమ అధీనం లోకి తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రజలు అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరు అలాంటి యాప్ లను డౌన్లోడ్ చేయకూడదన్నారు. ఈ మద్య కాలంలో మోసపూరితమైన ఆన్ లైన్ యాప్ లలో అధిక వడ్డీ ఆశా చూపి, పెట్టుబడికి రెట్టిపు సొమ్ము వస్తాయని అనేక మంది అమాయకులని మోసం చేస్తున్న కేసులు చాలా నమోదు అవుతున్నాయి అని,జిల్లా ప్రజలు ఇలాంటి అన్ లైన్ యాప్ లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు అని, ఎవరైనా ఇలాంటి మోసాలకు గురి అయితే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని, హెల్ప్ లైన్ నంబర్ 1930 కు కానీ, ఎన్సిఆర్ పి పోర్టల్ (%www.cyber-crime.gov.in%) లో గానీ పిర్యాదు చేయాలని కోరారు.

# సూర్యాపేట జిల్లాలో ముమ్మర తనిఖీలు

**సిజింగ్ వాటికి రసీదు అందించాలి.**

**జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు.**



సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్టుల్లో ముమ్మర తనిఖీలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు అధికారులను ఆదేశించారు.జిల్లా అంతట ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్ట్ లలో గట్టి నిఘా పెంచాలని అన్నారు.బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, అదనపు యస్.పి.నాగేశ్వరవుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు డిజిటల్ లావాదేవీలు అలాగే బ్యాంక్ లావాదేవీలు రూ.5 లక్షల నుండి 10 లక్షల వరకు జరిగే వాటిపై అలాగే పోస్టల్ శాఖ ద్వారా జరిగే లావాదేవీలపై గట్టి నిఘా ఉంచాలని అన్నారు.రోజువారీ నివేదికలు ఎప్పటికప్పుడు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఎఫ్.ఎస్.టి,ఎస్.ఎస్.టి టీములు నిరంతరం ముమ్మర తనిఖీలు చేయాలని అన్నారు.చెక్ పోస్టుల వద్ద తనిఖీలు స్వాధీనం చేసుకున్న వాటికి తప్పకుండా రసీదు అందజేయాలని అలాగే బాధితులు ఇబ్బందులు పడకుండా ఆధారాలు చూపితే అందచేయాలని కలెక్టర్ సూచించారు.ఎక్సైజ్ శాఖ టీమ్స్ అక్రమ మద్యం సిజింగ్ చేయుటకు తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.లిక్కర్ తో పాటు ఇతర మత్తుపదార్థాలను స్వాధీనం చేసుకోవాలని అన్నారు.ముఖ్యంగా జిల్లాలో నల్ల బెల్లం,బెల్టు షాపుల నిర్వహణ కట్టడి చేయాలని సూచించారు.జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.రెవెన్యూ, పోలీస్,ఎక్సైజ్ శాఖ సమన్వయంతో కలసి పని చేయాలని సూచించారు. పట్టుకున్న అక్రమ నగదు, మద్యం, బంగారం, వెండి, ఇతర వస్తువులకు బాధితులు ఆధారాలు చూపితే గ్రీవెన్స్ కమిటీ పరిశీలన తదుపరి 24 గంటల లోపు అందచేస్తున్నామని తెలిపారు.జిల్లాలో 32 బృందాలు విధుల్లో ఉన్నారని,జిల్లా అంతటా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉందని ప్రజలు పూర్తిగా సహకరించాలని అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు నగదు రూ. 134.11 లక్షలు,మద్యం 8413.75 లీటర్ల విలువ రూ. 33.39 లక్షలు,పది వాహనాల విలువ రూ.2.32 లక్షలు,బంగారం,ఇతర ఆభరణాల విలువ రూ.113.63 లక్షలు ఇతర వస్తువుల విలువ రూ.70.28 లక్షలు మొత్తం 353.73 లక్షలు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ అప్పారావు,ఎక్సైజ్ పర్యవేక్షకులు లక్ష్మనాయక్,డి ఎఫ్ ఓ సతీష్ కుమార్,ఇన్కమ్ టాక్స్ అధికారి,డిసిఓ పద్మ,లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ,ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల మొదటి రాండమేషన్ ప్రక్రియ పూర్తి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**

నల్లగొండ ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి): ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవిఎం) రాండమైజేషన్ కార్యక్రమాన్ని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని ఆమె రాజకీయ పార్టీల ప్రాతినిధులతో కోరారు. లోకసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. రాండమేషన్ ప్రక్రియలో ఏమైనా అనుమానాలు ఉన్నాయా........? అని జిల్లా కలెక్టర్ పార్టీల ప్రతినిధులను అడుగగా, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎటువంటి అనుమానాలు లేవు అని సమాధానం ఇవ్వడంతో ఈవీఎంల మొదటి



రాండమేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఈవీఎంల గోడౌన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఓపెన్ చేసి ఈవీఎంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, ఈవీఎంల నోడల్ ఆఫీసర్ పులిచింతల స్పెషల్ కలెక్టర్ నటరాజ్, 6 నియోజకవర్గాల ఏఆర్వోలు హాజరు కాగా, రాజకీయ పార్టీల తరపున బిజెపి అధికార ప్రతినిధి లింగస్వామి, కాంగ్రెస్



ప్రతినిది జూలకంటి సైదిరెడ్డి, టిఆర్ఎస్ అధికార ప్రతినిధి బక్క పిచ్చయ్య, బి ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, ఆమ్ ఆద్మీ పార్టీ జనరల్ సెక్రెటరీ యారా శ్రీను తదితరులు హాజరయ్యారు.

# ఈనెల 5 న నిర్వహిస్తున్న సిపిఎం భువనగిరి నియోజకవర్గం సమావేశంను జయప్రదం చేయండి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పిలుపు**




భువనగిరి,ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి): ఈనెల 5వ తేదీన భువనగిరి పట్టణంలోని ఎస్.ఎల్.ఎన్.ఎస్ ఫంక్షన్ హాల్లో భువనగిరి పార్లమెంటు యోజకవర్గం సిపిఎం అభ్యర్థి యండి. జహంగీర్ గారి గెలుపు కోసం నిర్వహిస్తున్న సిపిఎం భువనగిరి నియోజకవర్గం సమావేశంలో పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చినారు. బుధవారం భువనగిరిలోని సిపిఎం పట్టణ కార్యాలయంలో ముఖ్యుల సమావేశంలో అనురాధ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టి వారి ద్వారా డబ్బులు దండుకొని ఆ డబ్బుల ద్వారా ప్రజలనుండి ఓట్లు కొనుగోలు చేసి మరోసారి గద్దెనెక్కాలని చూస్తుందని విమర్శించారు.రాజ్యాంగ విలువలు పౌర హక్కులను కాలరాయాలను చూస్తూ లౌకిక వాదానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని తేవాలని కుట్రలు చేస్తున్నదని అన్నారు.అన్ని రంగాలలో దేశాన్ని అదోగతు పాలు చేసిన బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు.ఈ ప్రాంతము,అన్ని రంగాల్లో అభివృద్ధి కావాలంటి ప్రశ్నించి గొంతు పోరాడే నాయకుడు సిపిఎం అభ్యర్థి యండి. జహంగీర్ ను గెలిపించాలని వారు పిలుపు నిచ్చారు. భువనగిరిలో నిర్వహిస్తున్న సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులుబి.వెంకట్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ ,సిపిఎం జిల్లా కార్యదర్శి పార్లమెంటు అభ్యర్థి యండి.జహంగీర్ గార్లు పాల్గొంటున్నారని తెలియ జేశారు.ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల,మాతయ్య,పట్టణ కమిటీ సభ్యులు బందెల ఎల్లయ్య,వల్దాసు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

**కటికం జోగయ్య ఫౌండేషన్ చైర్మన్ వేణు**

గరిడేపల్లి ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):నిరు పేదలకు అండగా కటీకం జోగయ్య ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని కటికం జోగయ్య ఫౌండేషన్ చైర్మన్ కటికం వేణు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని పోనుగోడు గ్రామం పేద కుటుంబానికి చెందిన షేక్ సలీమ్ గత వారం రోజుల క్రితం మరణించడంతో కటికం జోగయ్య ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికం వేణు మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి మూడు వేల రూపాయల నగదుతో పాటు ఇరవై ఐదు కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామములో కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి కేజే ఫౌండేషన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడి మల్లయ్య,యేడిపాల సత్యనారాయణ రెడ్డి,ఆవుల నాగయ్య,అలుగుబెల్లి దేవి రెడ్డి, పోలంపల్లి సైదులు,చామకూరి గురుస్వామి,చామకూరి సుధాకర్, మంగ ప్రభాకర్, చామకూరి వెంకన్న, బత్తిని ప్రశాంత్, మచ్చ లింగస్వామి, అనంతు నవీన్,షేక్ ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి బీమా యోజన పథకంలో చేరండి

**ఏపీజీవీబి మేనేజర్ హర్షవర్ధన్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 03, (ప్రజాజ్యోతి) : ప్రధానమంత్రి బీమా యోజన పథకంలో చేరాలని ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ హర్షవర్ధన్ రెడ్డి ఖాతాదారులను కోరారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంక్ లో బుధవారం ఖాతాదారుల సమావేశం జరిగింది. అందులో పి ఎం జి ఎస్ వై పథకంలో చేరి మరణించిన చిమిర్యాల గ్రామానికి చెందిన గుడిపాటి అరుణ, సేరిగూడెం గ్రామానికి చెందిన బంధం అశోక్, కొత్తగూడెం గ్రామానికి చెందిన మర్ల కృష్ణయ్య లకు మంజూరైన రెండు లక్షల చొప్పున చెక్కులను వారి నామినీలకు అందజేశారు. ఈ పథకంలో చేరడం వల్లనే వారికి రెండు లక్షల చొప్పున ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకుంటున్నామన్నారు. అందుకే ఈ పథకంలో చేరాలని ఆయన ఖాతాదారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్, బ్యాంక్ అకౌంటెంట్, క్యాషియర్, బ్యాంకు మిత్ర, ఖాతాదారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రితమ్‌ను కలిసిన మండల ఎస్సీ సెల్ నాయకులు



తుంగతుర్తి ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్ ను బుధవారం తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీ నాయకులు గురువారం గాంధీభవన్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్చం అందజేసి అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని, తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంత వాసినైనా నాకు చైర్మన్ గా అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధిష్టానం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని ఈ ప్రాంత బిడ్డగా మీ అందరి సంక్షేమం కోసం ముందుండి పని చేస్తానని ప్రీతం హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, అన్నారం మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనుఖ్, కొమ్ము జోహార్, మాచర్ల అనిల్, తడకమల్ల పరశురామ్, మిరియాల నాగన్న, కలకోట్ల మల్లేష్, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ధ్వజస్తంభ ఉత్సవ మూర్తి శిఖర ప్రతిష్ట మహోత్సవం



చివ్వెంల ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి):చివ్వెంల మండలం బి బి గూడెం గ్రామంలో 60 సంవత్సరాల పురాతనమైన శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయాన్ని తిరిగి పునరుద్ధీకరణ మహో త్సవమునకు ధ్వజస్తంభదాత ధరావత్ వెంకన్న సుధారాణి విరాళం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకై ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారవేత్తలు అభివృద్ధి కొరకై ఎల్లవేళలా కృషి చేయడానికి ముందు ఉంటామని తెలియజేశారు.గురువారం ఉదయం ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని తెలియజేయుచున్నాను.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్ పడిదల ప్రసాద్,వేములపల్లి అశోక్,స్వర్ణ,వేములపల్లి నరేందర్, గండి కోట లక్ష్మయ్య,ధరావత్ రాజు,3 వ వార్డు కౌన్సిలర్ ధారావత్ రవి,కోడి సైదులు, వెంకన్న, రాములు, వెంకటేష్, ఆర్తిక్, లింగస్వామి,సురేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలి

**ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు లావుడీయ రాజు**




భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ మహాసభలు పరమేష్అధ్యక్షతన నిర్వహించగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియ రాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 7200 కోట్లు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నవని వాటిని వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు పరమేష్ సాయినాథ్ మాజీ జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు నాయకులు అజయ్ నందు ప్రసాద్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయానికి కృషిచేయాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి**



అడ్డగూడూరు ఏప్రిల్ 03 ప్రజా జ్యోతి న్యూస్ : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయానికి కృషిచేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి అన్నారు అడ్డగూడూరు మండల కేంద్రలో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానికుడైన చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి నాలుగు లక్షల పైచిలుకు మెజార్టీతో గెలిపించాలని కోరారు చామల కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో లేనప్పుడు ఎన్నో ఉద్యమాలలో పోలీసుల చేతులు లాటి దెబ్బలు తిన్న ఉద్యమకారుడు, నేడు కాంగ్రెస్ పార్టీ వారిని గుర్తించి వారికి భువనగిరి పార్లమెంట్ టికెట్ కేటాయించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దగ్గర అనుచరులుగా ముద్ర వేసుకొని కోమటిరెడ్డి బ్రదర్స్ అండదండలతో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీ సోనియా జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించి సోనియా గాంధీ రాహుల్ గాంధీకి బహుమతిగా ఇవ్వాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరినీ కోరారు.



# దొడ్డి కొమరయ్య 97వ జయంతి

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 03, (ప్రజాజ్యోతి) : అమరవీరుడు దొడ్డి కొమరయ్య పోరాటం వల్లనే నాడు సమాజంలో చైతన్యం పెరిగిందని కురుమ చైతన్య సమితి ప్రధాన కార్యదర్శి కోడూరు అశోక్ కురుమ అన్నారు. దొడ్డి కొమరయ్య 97వ జయంతి నీ పురస్కరించుకొని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య చేసిన సేవలను కొనియాడారు. ఆయన పోరాటపటిమ వల్లనే తెలంగాణ ప్రజలు మరింత చైతన్యవంతం అయ్యారన్నారు. ఆయన చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరువలేరన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బర్ల నరసింహ కురుమ, సలహాదారులు నీల జంగయ్య కురుమ, చెరుకుపల్లి సత్తయ్య కురుమ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

**సైబర్ సెక్యూరిటీ డిఎస్పి శ్రీనివాసరావు**

తుంగతుర్తి ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి): సైబర్ నేరాల పట్ల విద్యార్థులు తమ తల్లిదండ్రులు బంధువులకు అవగాహన కల్పించాలని సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. సైబర్ జాగరుకత దివాస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్, తుంగతుర్తి పోలీసు ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎస్పీ హాజరై మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్ల ఆగడాలు రోజురోజుకు మితి మీరిపోతున్నాయని, వారి బారి నుండి తప్పించుకోవాలంటే అవగాహన ఒక్కటే మార్గమని విద్యార్థుల తో పాటు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఇంట్లో పెద్దవారిని అప్రమత్తం చేయాలని కోరారు. అత్యాశకు పోయి సైబర్ నేరాల బారిన పడవద్దని సూచించారు. ఆన్లైన్లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని డబ్బులు ఫ్రీగా వస్తున్నాయి అంటే దాని వెనుక ఏదో కుట్రపూరితమైన విషయం దాగి ఉందని గుర్తించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే 1930 కు కాల్ చేసి గాని NCRB (https://www. cyber-crime.gov.in) హెూటల్ నందు రిజిస్టర్ చేసుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు, సైబర్ క్రైమ్ సిబ్బంది సైదులు, మహేష్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నోరు అదుపులో పెట్టుకోవాలి

**కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్**



తుంగతుర్తి ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి పై తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలని కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం తుంగతు మండల కేంద్రంలో ఏర్పడిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మాజీ ఎమ్మెల్యే కిశోర్ కుమార్ తన స్థాయిని మరచి సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల పై చేసిన అనుచిత వాఖ్యలను ఖండిస్తున్నామని, నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కు నియోజకవర్గ ప్రజల అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పినప్పటికీ స్థాయిని మరిచి ఇష్టానుసారంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల పై మాట్లాడడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు మరోసారి రానున్న పార్లమెంటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. స్థాయిని మరిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పదేపదే అనుచిత వ్యాఖ్యలు చేస్తే కేసీఆర్ దగ్గర మెప్పు పొందవచ్చనే భావనతో ఇష్టానుసారంగా మాట్లాడుతుండడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. కాంగ్రెస్ నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే కిషోర్ నియోజకవర్గంలో ఎక్కడ తిరిగిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో అర్వపల్లి మండల అధ్యక్షులు గగుల్ల శ్రీను, నిమ్మనకోటి గణేష్, శ్రీకాంత్, పెనర మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలలో తనిఖీలు చేపట్టిన జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రావణ్ కుమార్



కొండ మల్లేపల్లి, ఏప్రిల్ 03 ప్రజా జ్యోతి: ఫర్టిలైజర్ (ఎరువుల) దుకాణల తనిఖీలో భాగంగా కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో గల శ్రీరామ ఫెర్టిలైజర్స్, మనీ ఫర్టిలైజర్స్, దివ్య ట్రేడర్స్, మన గ్రోమోర్ సెంటర్ మరియు రైతు సేవా సహకార సంఘం లలో జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రావణ్ కుమార్ తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో ఈ-పాస్ యంత్రములు గల ఎరువుల నిల్వల వివరాలు గోదాములో ఉన్న ఎరువుల నిల్వల వివరాలతో తనిఖీ చేయడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఆధార్ నమోదు చేయకుండా ఎరువుల అమ్మకాలు చేపట్టొద్దని ఆదేశించారు. రైతులకు ఎరువులను ఈ-పాస్ యంత్రాల ద్వారా మాత్రమే విక్రయించాలని, రానున్న ఖరీఫ్ సీజన్ కు సరిపడా ఎరువులు మరియు విత్తనాలు అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. అదేవిధంగా దుకాణాల ఎదుట ధరల పట్టిక ఏర్పాటు చేయాలని దుకాణాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి వెంట ఏడిఏ ఆర్ శ్రీలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి ఎస్ వెంకన్న ఉన్నారు.

# చైతన్య విప్లవ స్ఫూర్తి దొడ్డి కొమరయ్యకు ఘన నివాళులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 03, ( ప్రజా జ్యోతి ): భూమికోసం భుక్తి కోసం పోరాటం చేసిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత అని యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సర్నాల వెంకటయ్య అన్నారు. దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక యాదవ సంఘం భవనంలో యాదవ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య యాదవ్, పసుల కాశీ యాదవ్ లు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాటి దొర, దేశముఖులకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణా సాయుధ పోరాటంలో తొలి అమరుడు అయిన దొడ్డి కొమురయ్య అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేడు సామాజికంగా దోపిడీకి గురవుతున్న అణగారిన వర్గాల ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం నిరంతరం ప్రయత్నం చేయాలని అలా చేసినప్పుడే దొడ్డి కొమరయ్య ఆశయాలు సాధించినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వ అశోక్, దొంకల వెంకటేశ్వర్లు కలికనబోయిన కోటయ్య, జానపాటి శ్రీనివాస్, దారం నాగరాజు, చిర్ర మల్లయ్య, యాదవ సంఘం మిర్యాలగూడ మండల అధ్యక్షులు గుడిపాటి వెంకటేశ్వర్లు యాదవ యువజన సంఘం నాయకులు గంగుల భిక్షం, బచ్చనబోయిన మహేష్ పాల్గొన్నారు.





# తాటి చెట్టుపై నుండి పడి కల్లు గీత కార్మికుడు మృతి

చివ్వెంల ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి):తాటి చెట్టు పైనుండి పడి కల్లుగీత కార్మికుడు మృతి చెందిన సంఘటన చివ్వెంల మండల పరిధిలోని కుడ కుడ గ్రామంలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం కుడ కుడ గ్రామానికి చెందిన బూర సోమయ్య,తండ్రి భిక్షం,వయసు 44 సంవత్సరాలు కుడ కూడ గ్రామ శివారులో కల్లు గీత కార్మికుడు వృత్తిలో భాగంగా కళ్ళు గీయుటకు తాటిచెట్టు ఎక్కుతుండగా మధ్యలో మోకు జారి ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు.చుట్టూ పక్కల వారు చూసి హాస్పిటల్ కు తరలించగా పరిశీలించిన డాక్టర్,మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని చెప్పగా బుధవారం హైదరాబాద్ తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో సోమ నరసయ్య మృతి చెందాడు.అతని పెద్ద కుమారుడు మహేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం చేసి మృతుని కుటుంబ సభ్యులకు అప్పగించామని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

# ప్రేక్షకాదరణతో కొనసాగుతున్న నందిని నాటక పోటీలు...!

## శ్రమకు తగ్గ ఫలితం దక్కుతుంది - మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం హర్షం



మిర్యాలగూడ, ఏప్రిల్ 03, ( ప్రజా జ్యోతి ): ప్రేక్షకుల ఆదరణతో పట్టణంలోని మినీ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్తంగా నిర్వహించు పద్య, పౌరాణిక, సాంఘిక నందినీ నాటకోత్సవాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నాల్గవ రోజు బుధవారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అష్టావధాని విశ్రాంతి ఆంగ్ల ఉపాధ్యాయులు కాటేపల్లి లక్ష్మీనరసింహమూర్తి, సీనియర్ రంగస్థలం నటులు గుంటి పిచ్చయ్య,కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, ముఖ్యఅతిథిలుగా గా విచ్చేసి జ్యోతిని వెలిగించి నాటకోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసలకు లోనై నందినీ నాటకోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నాటకోత్సవాలకు సహకరించిన దాతలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఐదు రోజులుగా మినీ రవీంద్ర భారతి ఆడిటోరియంలో నాటికలను ఘనంగా నిర్వహించామని ప్రేక్షకులు అధిక సంఖ్యలో తిలకించి కరతాల ధ్వనులతో అభినందించటం ఆనందంగా ఉందన్నారు.అనంతరం టి.బి.ఆర్స్ థియేటర్స్ హైదరాబాద్ వారిచే 'శ్రీ స్వామి అయ్యప్ప' పద్య నాటిక, నటరాజ్రమిటి అసోసియేషన్ పెందుర్తి వారిచే శిథిల జీవితం సాంఘిక నాటిక,డాక్టర్ రామన్ ఫౌండేషన్ వారి శ్రీ సాయిబాబా నాట్యమండలి విజయవాడ వారిచే 'మాధవ వర్మ' పద్య నాటికలను ప్రదర్శించారు. నాటికల అనంతరం విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కళాకారులకు ప్రశంసా పత్రాలతో పాటు నగదును అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు, అధ్యక్ష కార్యదర్శులు భుజంగరావు పులి కృష్ణమూర్తి శర్మ, గ్యార సాయిలు, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, చంద్రశేఖర్ రావు జానకిరామ శర్మ,ఎం. డి ఇనాయతుల్లా, దుర్గి శ్రీనివాస్ శర్మ, పరిమి రామావతారం, మామిడాల ఉపేందర్, బాబురావు, బాపనయ్య, రాఘవయ్య, పయ్యావుల శ్రీనివాసరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఐకెపి సెంటర్‌ను ప్రారంభించిన చివ్వెంల తహసిల్దార్



చివ్వెంల ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి):రైతులు పండించిన వరి ధాన్యానికి సరైన మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సిహెచ్ కృష్ణయ్య,కోరారు.బుధవారం మండల పరిధిలోని రోళ్ల బండ తండ లో ఐకెపి ఆధ్వర్యంలో చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారులకు అమ్మి మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం వరి ధాన్యానికి మద్దతు ధర అందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నదని.ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ ఐకెపి స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ,ఏ.పి.ఎమ్ రాంబాబు,ఆర్ ఐ శ్రీను,ఐకేపీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి



హుజూర్ నగర్ ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి): నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రం ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం పట్టణంలోని గోవిందపురం కాలనీలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు,జర్నలిస్ట్ కోల నాగేశ్వరరావు పెద్ద కుమార్తె కోలా ఉదయభాను- పోటు ఉపేందర్ ల వివాహం సందర్భంగా ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర జల వనరులు మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ఆశీర్వదించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు చిలకపత్తిని సౌజన్య బుల్లెద్దు ధనమ్మ జైలు కస్తాల శ్రావణ్ కుమార్, కార్యంగుల వెంకటేశ్వర్లు, కుక్కడకు మహేష్ గౌడ్, కోల పద్మావతి నాగేశ్వరరావు, రంగయ్య సీతమ్మ ఫోటు పద్మ. రమేష్ బాబు ఎండి రాజేష్ పాషా. కుంట సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# రసాయనశాస్త్ర విభాగంలో కూడా అత్యుత్తమ ఉద్యోగ అవకాశాలు

## ఎంజి యూనివర్సిటీ ప్రొఫెసర్ రమేష్

మిర్యాలగూడ,ఏప్రిల్ 03,( ప్రజా జ్యోతి ): రసాయన శాస్త్ర విభాగంలో కూడా అత్యుత్తమ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని మహాత్మా గాంధీ యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగ అధిపతి, ప్రొఫెసర్ దోమల రమేష్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక విజేత పిజి, డిగ్రీ కళాశాల సెమినార్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రసాయన శాస్త్ర విభాగ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు ఎలా ఏ విధంగా అందిపుచ్చుకోవాలో వివరించారు. ప్రొఫెసర్ రమేష్ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బిఓఎస్ చైర్మన్ గా, ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్ గా, సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనంజయ మాట్లాడుతూ మహాత్మా గాంధీ యూనివర్సిటీ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు అందజేస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అధ్యాపక బృందం బి.శ్రీనివాస చారి, బి.జ్యోతి, పి.స్వామి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పంట కోత ప్రయోగాలు- దిగుబడి అంచనా



నార్కట్ పల్లి ఏప్రిల్ 3( ప్రజా జ్యోతి) ప్రతి సంవత్సరం వానకాలం, యాసంగి సీజన్లో రాష్ట్ర అర్థ గణాక శాఖ ఆధ్వర్యంలో పంట కోత ప్రయోజనాల ద్వారా దిగుబడి అంచనా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అమ్మనబోలు రెవెన్యూ గ్రామంలో రైతులు ఎండి. ముజాహిద్, సామ శంకర్ రెడ్డి పొలంలో బుధవారం జిల్లా ప్రణాళిక అధికారి సీ. నిరంజన్ రావు, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్స్ విజయ్ కుమార్, జయమ్మ వరి పంటకు పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఒంటకోత ప్రయోగంలో భాగంగా యాదృచ్ఛికంగా ఎంపిక చేయబడిన పొలంలో5 ఎ0 5 ఎం భాగంలో వరి పంటను కోసి, మార్పిడి చేసి, కొంతం మొత్తం ఎకరాకి ఎంత దిగుబడి వస్తుందో అంచనా పద్ధతుల ద్వారా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల గణాంక అధికారి మల్లికార్జున్, అమ్మనబోలు అగ్రికల్చర్ ఎక్టెన్షన్ ఆఫీసర్ శిరీష, రైతులు, రమేష్ ,మహేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్టీరింగ్ తిప్పుతూనే ప్రభుత్వ కొలువులో స్టేట్ ర్యాంక్‌లు





హుజూర్ నగర్ ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి) : స్టీరింగ్ తిప్పుతూనే ప్రభుత్వ కొలువులో స్టేట్ ర్యాంక్ సాధించిన లింగగిరి వాస్తవ్యులు మండల పరిధిలోని లింగగిరి గ్రామానికి చెందిన షేక్ లతీఫ్ మధిర శ్రీనివాస్ రెడ్డిలు గత సంవత్సరం ఏప్రిల్ 02 న జరిగిన టీఎస్ఎల్పిఆర్బి పరీక్షలు రాయగా మంగళవారం వాటి ఫలితాలు వెలువడ్డాయి స్టేట్ మొదటి ర్యాంకు షేక్ లతీఫ్, స్టేట్ మూడో ర్యాంక్ మధిర శ్రీనివాస్ రెడ్డిలు సాధించారు.వారికి ఫైర్ డిపార్ట్మెంట్ లో ఆపరేటర్ గా కొలువులు రావడం జరిగిందన్నారు. పేదరికంలో పుట్టి బ్రతుకుతెరువు కోసం లారీ డ్రైవర్ లుగా పనిచేస్తూ వారికున్న సమస్యలనీ అధిగమించి స్టీరింగ్ తిప్పుతూనే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి కన్న తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి గొప్ప పేరు తీసుకొచ్చారు.వీరిద్దరూ లారీ డ్రైవర్ గా పని చేస్తూనే మిగిలిన సమయంలో పట్టుదలతో నిరంతరం చదువుతూ ఈ ఉద్యోగాలు సాధించి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచారు.

# మిర్యాలగూడ బిజెపి కన్వీనర్ పదవికి రాజీనామా చేసిన రతన్ సింగ్



మిర్యాలగూడ,ఏప్రిల్ 03, (ప్రజాజ్యోతి ): బీజేపీ మిర్యాలగూడ అసెంబ్లీ కన్వినర్ పదవికి బానోతు రతన్ సింగ్ బుధవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పంపినట్లు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గం నుండి పోటి చేసిన అభ్యర్థి సాదినేని శ్రీనివాసరావు, ప్రభారీ పని తీరు వల్ల నష్టపోయామని, పార్లమెంట్ ఎన్నికలలో కూడా నష్టం జరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభారీ పార్టీ అభివృద్ధి కోసం తన విధులను నిర్వహించనివ్వ లేదని, ఆటంకం కలిగించారని ఆరోపించారు. వారి వల్ల పార్టీ బలహీన పడిందని, పార్లమెంట్ ఎన్నికల్లో బలపడటం కష్టం అన్నారు. వారి వైఖరి వల్ల పని చేయలేక పోతున్నానని, పార్టీకి న్యాయం చేయ లేక పోతున్నానని తన రాజీనామాను ఆమోదించాలని పార్టీ అధ్యక్షుడిని కోరారు.



## నెమిల హైస్కూల్ విద్యార్థులకు సైబర్ సేఫ్టీ, సైబర్ అంబాసిడర్ గుర్తింపు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు

రాజాపేట, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి): రాజాపేట మండలంలోని నెమిల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తత పై ఐదు రోజుల శిక్షణలో పాల్గొని సైబర్ అంబాసిడర్లుగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా తెలంగాణ పోలీస్ మహిళా భద్రతా విభాగం పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక ఆన్లైన్ శిక్షణ ఇస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నిక చేయబడిన పాఠశాల విద్యార్థులకు సైబర్ భద్రత నిపుణుడు రక్షిత్ టాండన్ మార్గదర్శకంలో ఆన్లైన్ శిక్షణ నెమిల విద్యార్థులకు ఇచ్చారు . సైబర్ నేరాల పట్ల అవగాహన తప్పించుకొను మార్గాలు మహిళలపై సైబర్ వేధింపులు నిరోధానికి ఆరు నుండి పది తరగతుల విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. వీటితోపాటు పాఠశాల ఉపాధ్యాయులను కూడా ఇందులో భాగ స్వామ్యులను చేసారు . నెమిల పాఠశాల నుండి శిక్షణ పొందిన మన్నె శ్రీవాణి ,వేముల భవ్య శ్రీ ,మర్రి శైలజ, పిడిశెట్టి చైతన్యలకు సర్టిఫికెట్లను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజాపేట ఎస్సై సుధాకర్ రెడ్డి ఎ.ఎస్.ఐ మైసయ్య విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. శిక్షణ పొందిన విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, మహిళలకు తెలియజేసి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భారతి, ప్రసూనకుమారి ,మల్లేష్, శ్రీమతి , పి.సి.వెంకటేష్ , హెచ్.జి. శ్రీనివాస్ పాల్గొన్నారు.ల

## మారుమూల గ్రామం నుండి డాక్టర్ పట్టా అందుకున్న మనీషా

పాలక వీడు, ఏప్రిల్ 3( ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జానపహాడ్ గ్రామానికి చెందిన షేక్ పీర్ సాహెబ్ - సైదాబీల కుమార్తె షేక్ మనిషా ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కాలేజీలో 2018 బ్యాచ్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసినది. జిల్లా కలెక్టర్, కాలేజీ డైరెక్టర్ లు షేక్ మనిషా కి డాక్టర్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు గ్రామీణ ప్రాంతం నుంచి డాక్టర్ చదువులు చదువుకోవాలంటే ఎంతో ఖర్చులతో కూడిన పనిఅని నీతో పట్టుదలతో చదివి ,డాక్టర్ సర్టిఫికెట్ అందుకున్న తర్వాత ఆ కష్టాన్ని మర్చిపోయామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతం నుండి ఒక అమ్మాయి డాక్టర్ కావటంతో గ్రామస్తులు, పలువురు ప్రశంసించారు.



# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన యుగేందర్ రెడ్డి

### అల్లా ఆశీస్సులతో బాలు నాయక్ కు మంత్రి పదవి రావాలి ముస్లిం పెద్దలు



కొండ మల్లేపల్లి ఏప్రిల్ 03 ప్రజా జ్యోతి: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు, ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని కొండ మల్లేపల్లి జడ్పీటీసీ సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో సాయి కృపా ఫంక్షన్ హాల్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని, పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలుస్తాయన్నారు, కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు సోదరభావంతో మెలగాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో తన వంతుగా ము స్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్త్యా దేవేంధర్ నాయక్, ఎంపిపి నల్లగాసు జానీ యాదవ్, ఎంపీటీసీ కాశయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి మాద్గుల యాదగిరి, సాయి, కుంభం శంకర్, మల్లేష్ ముస్లిం పెద్దలు నజీర్ మౌలానా, నిరంజన్, గౌస్ భాయ్, సలాం భాయ్, ముజీబ్, షుకూర్, లాయక్, తదితరులు పాల్గొన్నారు.



## నాంపల్లి, చండూర్ మండల ప్రజలకు రైలు కూత వినిపించనుంది




నాంపల్లి, ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి): నాంపల్లి,చండూరు మండలంలోని వాసులకు రైలు కూత వినిపించనున్నది. ఇప్పటికే ఆయా మండలాల మీదుగా రైల్వే యంత్రాంగం బుధవారం ప్రత్యేకంగా ఎయిర్ క్రాఫ్ట్ ద్వారా సాటిలేటర్ సర్వే నిర్వహించడంతో సానికులు ఆశ చిగురిస్తున్నాయి. చండూరు మండలం రైలు కూత ఇన్ఫెక్షన్ ఉన్నది.ఇప్పటికే ఆయా మండలాల మీదుగా రైల్వే లైన్ ఏర్పాటుకు ప్రాథమిక సర్వే పూర్తి చేసిన యంత్రాంగం మంగళవారం ప్రత్యేక ఏ క్రాస్ ద్వారా శాటిలైట్ సర్వే నిర్వహించడంతో స్థానికులు ఆశలు చిగురుస్తున్నాయి. ఇవాళ సిబ్బంది విభాగం ద్వారా నల్గొండ మండలంలోని అన్నారేదిగూడెం కనగాల మండలంలో పరిధిలోని కెవి తండాలోని మంచినీళ్ల బావి జి చెన్నారం ఏమి రెడ్డిగూడెం పగిడిమర్రి షాప్లాపురం రేగట్ట చండూరు మండలం వరదల పెల్లి గ్రామాల విధిగా రైలు మార్గం కోసం హెయిర్ రాజ్ సర్వే నిర్వహించింది. డోనకల్ నుంచి కూస్కోని వచ్చింది. నుంచి పాలేరు మోతే సూర్యాపేట భీమవరం తిప్పర్తి నల్గొండ కనగల్లు చండూరు నాంపల్లి మీదుగా గద్వాల్ వరకు రైల్వే లైన్ పాదమిక సర్వే పూర్తి అయింది సిబ్బంది సర్వే చేయడంతో సైనికులు ఒక లైన్ రెండు లైన్లు అంటూ ఇంజనీరింగ్ సిబ్బంది ఆర తీస్తున్నారు .శాటిలైట్ ద్వారా ఇప్పటికీ ప్రాథమికంగా సర్వే నిర్వహించిన ప్రైవేట్ కాన్సెన్సీ మంగళవారం చాక్లెట్ ఆధారిత డిప్లరేషన్ గ్లోబల్ పోసిషన్ సిస్టం డిజిపిఎస్ ఎలక్ట్రానిక్ టోటల్ స్టేషన్ అనే రెండు పద్ధతులను ఉపయోగించి కచ్చితంగా తెలుసుకునేందుకు స్టాఫ్ వేరు ప్రోగ్రాం సాయంతో సర్వే నిర్వహించింది 25 కిలోమీటర్ల ఒక డిజిపిఎస్ నో ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఏ క్రాస్ ద్వారా మంగళవారం ఏడు సెంటర్లో విజయవాడ నుంచి సూర్యాపేట భీమవరం మోతే తిప్పర్తి నల్గొండ కనగాలు చండూరు శివారు వరకు ఏరియల్ సర్వే నిర్వహించారు. అన్ని సమస్యగా జరిగితే ఈ ప్రాంత ప్రజలకు రైలు కూత వినిపించనుంది.

## ఘనంగా దొడ్డి కొమరయ్య 97వ జయంతి




రాజాపేట, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి దొడ్డి కొమరయ్య 97వ జయంతిని పురస్కరించుకొని బుధవారం రాజపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ కూడలి వద్ద కురుమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, నైజాములకు, దేశ్ముకులకు, దొరలకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో దొడ్డి కొమరయ్య చూపించిన తెగువ అజరామమైందన్నారు. ఆ మహనీయుని ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో బహుజన సమాజం ముందుకు నడిచి సామాజిక న్యాయ సాధన కోసం బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం అడ్ హక్ కమిటీ నేతలు వస్పరి సుధాకర్, గౌర బక్కయ్య, చీర మహిపాల్, రేగు సిద్ధులు, అఖిలపక్ష నేతలు నెమిల మహేందర్ గౌడ్,నమిలి కేదారి గౌడ్ ,ఎర్రగోకుల జస్వంత్, చిగుళ్ల లింగం, తాజా మాజీ సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్ ,కురుమ సంఘం నాయకులు, రేగు శ్రీశైలం,కాకల్ల ఉపేందర్, బాల్ద శ్రీకాంత్ ,కాకల్ల భరత్, కాకల్ల ఉపేందర్, దయ్యాల శ్రీనివాస్, జన్నె సిద్ధులు, మాపుభాస్కర్, గుంటి యాదగిరి, నాకీర్త సిద్ధులు, గుంటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు ప్రధాన వీధులలో భారీ ప్రదర్శన నిర్వహించారు. తొలి తెలంగాణ అమరుడు దొడ్డి కొమరయ్య ఆశయ సాధన కోసం అందరూ భాగస్వామ్యం కావాలని నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నారికేల సమర్పణ చేశారు.

# నీటి చౌర్యం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ హరిచందన**

**వేములపల్లి వద్ద ఎడమ కాలువ పరిశీలన**



నల్లగొండ, ఏప్రిల్ 03, (ప్రజా జ్యోతి): తాగునీటి ఎద్దడి తీర్చేందుకు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు విడుదల చేసిన నీరు అక్రమ వినియోగానికి గురికాకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశించారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రం వద్ద ఎడమ కాలువ నీటి సరఫరాను పరిశీలించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీరు నాగేశ్వరరావు ద్వారా నీటి సరఫరా వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ ద్వారా ఖమ్మం జిల్లా ప్రజలకు మిషన్ భగీరథ తాగునీటిని అందించడంతోపాటు, సూర్యాపేట జిల్లాలోని కొంత భాగానికి తాగునీటిని సరఫరా చేసేందుకు గాను, మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా 5000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయటం జరిగిందని, ఎస్ ఈ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం వేములపల్లి 58 వ కిలోమీటర్ వద్ద 3800 క్యూసెక్కుల నీటి సరఫరా ఉందని, గురువారం వరకు జిల్లా సరిహద్దు 72 వ కిలోమీటర్ వద్ద ఇది 4800 క్యూసెక్కులకు చేరుకుంటుందని, సూర్యాపేట జిల్లా ఇంజనీరింగ్ అధికారులు నీటి సరఫరాను ఇలాగే కొనసాగించినట్లయితే పాలేరు రిజర్వాయర్ కు పూర్తిస్థాయిలో నీరు చేరుకుంటుందని ఆయన తెలిపారు. కాగా సాగర్ జలాలు అక్రమ వినియోగానికి వినియోగించకుండా మండల స్థాయి అధికారులతో ప్రత్యేక నిఘాటి ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణ చందర్, ఇరిగేషన్, ట్రాన్స్ కో అధికారులు, మండల అధికారులు ఉన్నారు.





## పవిత్ర సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి**

నిడమనూరు, ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి): పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. బుధవారం నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో నిడమనూరు జెడ్పీటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, నిడమనూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంకతి సత్యం, పిసిసి డెలికేట్ మెంబర్ ముంగి శివమారయ్య యాదవ్, ఉన్నం చిన్నవీరయ్య, మాజీ ఎంపీపిఅంకతి వెంకటరమణ కుందూరు లక్ష్మారెడ్డి,బోల్లం బాలయ్య,వెంకటయ్య,,ఉప సర్పంచ్ శేషరాజు శ్రీనివాస్, చేకూరి వంశీ,పురుషోత్తం, ముస్లిం సోదరులు చోటే,ఖలీల్ ,షేర్ రహీం,అత్తార్, జహంగీర్ ,అనీఫ్ షహీద్,దస్తగిరి,సాలయ్య, తదితరులు పాల్గొన్నారు

## తాగునీటి అవసరాల కోసమే సాగర్ జలాలు

**పాలేరు నిండితే రెండు జిల్లాలకు తాగునీరు సమస్య తీరుతుంది**

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు**



పెన్ పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 3(ప్రజా జ్యోతి): త్రాగునీటి అవసరాల కోసం నాగార్జున సాగర్ జలాలు విడుదల చేయడం జరిగిందని ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ లో జలాశయం డెడ్ స్టోరేజీకి చేరడంతో సాగర్ జలాలు విడుదల చేయడం జరిగిందని. తాగునీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి, దోస పహాడ్ గ్రామం వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువలు ప్రవహిస్తున్న నీటిని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్లో నీరు డెడ్ స్టోరేజ్ కి చేరడంతో నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి పాలేరు జలాశయానికి నింపడం కోసం నీటిని విడుదల చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రవహిస్తున్న సాగర్ నీటిని ఎవరు దుర్వినియోగం చేయకుండా జిల్లావ్యాప్తంగా 26 టీంలు ఏర్పాటు చేసి 150 మంది సిబ్బందిని 24 గంటలు కాపలా ఉంచామని తెలిపారు. పాలేరు జలాశయం నిండితే మరో మూడు నెలల పాటు సూర్యాపేట జిల్లాలోని 393 ఆవాసాలకు 193 గ్రామపంచాయతీలు రెండు మునిసిపాలిటీలకు త్రాగునీటి ఎద్దడిని నివారించవచ్చుని అన్నారు. ఎన్ఎస్పి కాలువ కింద ఉన్న రైతులు ఎవరూ కూడా తమ మోటార్లను ఆన్ చేయవద్దని. మోటార్లకు ఉన్న కనక్షన్ లు రెండు రోజులపాటు తొలగించడం జరిగిందన్నారు .కాబట్టి రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, తాసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, ఎస్ ఐ పెరిక రవీందర్, ఆర్ ఐ సుందరి మట్టయ్య, పంచాయతీ కార్యదర్శి దివ్యభారతి, గ్రామపంచాయతీ సిబ్బంది పలువురు రైతు సోదరులు పాల్గొన్నారు.



## పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు.**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**




సూర్యాపేట కలెక్టరేట్, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు.రైతులు ఆరబెట్టి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు.రైతులకు సలహాలు,సందేశాలు కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులతో రైతుల సలహాలు,సందేశాలపై నివృత్తి చేయడం జరుగుతుందని కంట్రోల్ రూమ్ నెం.6281492368 కి కాల్ చేయాలని తెలిపారు.ధాన్యం కేంద్రాల్లో వేసవి దృష్ట్యా రైతులు,హమాలీలకు మౌలిక వసతులు కల్పించామని తెలిపారు.కేంద్రాల్లో టార్పాలిన్,పాడి క్లినర్స్,తేమశాతం మిషన్లు అన్ని సరిపడ ఉన్నాయని తెలిపారు.గన్ని బ్యాగులు ప్రస్తుతం 39,33,501 ఉన్నాయని మరో 49,38,899 బ్యాగులు ఇండెంట్ పెట్టామని జిల్లాకు త్వరలో అందనున్నట్లు తెలిపారు.ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు 3,54,896 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వచ్చే అంచనా ఉందని ఆదిశగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల్లో గ్రేడ్ ఏ రకం ప్రతి క్వింటాకి రూ.2203/-అలాగే సాధారణ రకానికి రూ.2183/-చెల్లించనున్నట్లు కలెక్టర్ ఈ సందర్బంగా తెలిపారు.

## ప్రపంచ స్థాయి ఆర్ట్ కాంపిటీషన్లో ప్రథమ బహుమతి పొందిన జస్వంత్ కుమార్

పాలక వీడు, ఏప్రిల్ 3( ప్రజా జ్యోతి): పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామానికి చెందిన ఉబ్బపల్లి సైదులు ఉబ్బపల్లి లత కుమారుడు జశ్వంత్ కుమార్ టీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ అండ్ జె ఆర్ సి (బాయ్స్) హుజూర్నగర్ పాఠశాల లో ఆరవ తరగతి చదువుతున్న జస్వంత్ కుమార్ ఇటీవల జరిగిన ముంబై రంగు ఉత్సవ కాంపిటే షన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ స్థాయి ఆర్ట్ కాంపిటీషన్లో కలరింగ్ స్కెచ్ కార్టూను, పోలాజ్ హ్యాండ్ రైటింగ్, గ్రీటింగ్ కార్డ్ కాంపిటీషన్లో ప్రథమ బహుమతి పొందాడు. ఈ సందర్భంగా ఉబ్బపల్లి జస్వంత్ కుమార్ ను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సన్మానించి బహుమతిని అందజేశారు. జస్వంత్ కుమార్ మాట్లాడుతూ నేను ప్రపంచం స్థాయిలో కాంపిటీషన్ కి సెలెక్ట్ అయి అవార్డు రావడం ఆనందగా ఉందని,నన్ను ఇంత ప్రోత్సహించిన మా టీచర్ నాగ జాను సూరేపల్లి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను,.నా తల్లిదండ్రులు కృతజ్ఞతలు చెబుతూ..ఇక ముందు ఆర్ట్స్ లో మంచి పేరు తెచ్చుకొని మా కుటుంబానికి, గురువులకు స్కూలుకి మంచి పేరు తెస్తాను అని అన్నాడు.

